


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 16 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 7


## జిల్లాలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు



*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :*

జిల్లాలలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో కాలనీలలో , ప్రముఖ వీధుల్లో బాధ్యతగా పౌరులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు శనివారం ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు

మిగతా 2 లో...



## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :*

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంత్ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారొ , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా

మిగతా 2 లో...



## ఆదివాసి పల్లెలకు... విద్య మిథ్య..

2 లో..

- స్థానిక నివాసాలకు ససేమిరా అంటున్న ఉపాధ్యాయులు ?
- ఊతమిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు...!
- సంఘాల అండదండలతో నచ్చిన చోటికి బదిలీలు....
- అరకొర విద్యా బోధనతో అట కెక్కుతున్న చదువులు

◆ చర్ల, ప్రజాజ్యోతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎనలేని కృషితో నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగుతున్న తరుణంలో మారుమూల పల్లెల్లో, కుగ్రామల్లో సైతం పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, విద్యాబుద్ధులు నేర్పించాలని నూతన ఉపాధ్యాయ నియామకాలు జరుపుతూ వెనుకబడిన గ్రామాలకు ఉపాధ్యాయులను బదిలీలు జరిపినా కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లడానికి విముఖతతో ఉన్నట్లు ఆదివాసి ప్రజలు పేర్కొంటున్నారు..

## మారుమూల ప్రాంతాల్లో... నేత్ర చికిత్సా శిబిరాలు అభినందనీయం

### ఐటీడీఏ పీవో రాహుల్

*భద్రాచలం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :*

ప్రపంచంలో అన్ని జీవరాశుల కంటే ఉత్తమమైంది మానవజన్మ... అందులో సర్వేంద్రియానం.. నయనం ప్రధానమని ప్రతిఒక్కరికీ చూపు నివ్వాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ , రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులు భద్రాచలంలో నేత్రచికిత్సా శిబిరాలు నిర్వహించి అందరికీ చూపునిస్తుండటం అభినందనీయమని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ముగింపు కార్యక్రమానికి హాజరైన పీవో మాట్లాడారు. మారుమూల ఆదివాసీ

మిగతా 2 లో...



## శభాష్ సింధు..

### జిల్లా కలెక్టర్ ప్రశంసలు

### జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు పేరు తెచ్చిన సింధుకు ఘన సన్మానం



2 లో...

## జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు

(మొదటి పేజీ తరువాయి...)

పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## మారుమూల ప్రాంతాల్లో నేత్ర చికిత్సా శిబిరాలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి...)

గిరిజన గ్రామాల్లో నిరుపేద గిరిజనులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి అందుకు తగినట్లుగా సౌకర్యాలు కల్పించడం నిజంగా అభినందనీయమని నిర్వాహకులను పీవో అభినందించారు. 150 గిరిజన గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటిపరీక్షలు చేయించి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసేలా కృషిచేస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొన గిరిజనులకు సేవలందించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గం సభ్యుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 6 నుంచి ఫిబ్రవరి 15వరకు 102 రోజుల్లో 28 క్యాంపు్ల నిర్వహించి 1075 మంది నిరుపేద గిరిజనులకు రెడ్ క్రాస్ సొసైటీ సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చిండన్నాడు. డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ ఉచిత నేత్ర చికిత్సా కార్యక్రమం విజయవంతం కావడానికి అహర్నిశలూ సేవలందించిన లయన్స్ క్లబ్ , రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినులకు వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సేవలందించిన వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీతో జనరల్ డేవిడ్ రాజ్, చైతన్య, రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవ రావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకటపుల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేచే కళ్లజోళ్ల పంపిణీ....

భద్రాచలం పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో శనివారం జరిగిన ఉచిత నేత్రచికిత్సా శిబిరంలో గతంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, నిర్వాహకులు ఎస్ఎల్ కాంతారావు, లయన్స్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు పుష్పగిరి కంటి అసుపత్రి వైద్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ సింధు..



కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి : 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరా ఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 4★100 రిలే అథ్లెటిక్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , చుంచుపల్లి తండాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25000/– చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ , తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి , కార్యాలయ సిబ్బంది తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి పల్లెలకు...

# విద్య మిథ్య..

- స్థానిక నివాసాలకు ససేమిరా అంటున్న ఉపాధ్యాయులు ?
- ఊతమిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు...!
- సంఘాల అండదండలతో నచ్చిన చోటికి బదిలీలు....
- అరకొర విద్యా బోధనతో అట కెక్కుతున్న చదువులు

◆ చర్ల, ప్రజాజ్యోతి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎనలేని కృషితో నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగుతున్న తరుణంలో మారుమూల పల్లెల్లో, కుగ్రామల్లో సైతం పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, విద్యాబుద్ధులు నేర్పించాలని నూతన ఉపాధ్యాయ నియామకాలు జరుపుతూ వెనుకబడిన గ్రామాలకు ఉపాధ్యాయులను బదిలీలు జరిపినా కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లడానికి విముఖతతో ఉన్నట్లు ఆదివాసి ప్రజలు పేర్కొంటున్నారు..**

ఉపాధ్యాయులు స్థానికంగా ఉండడం కోసం జీతం కాకుండా హెచ్ ఆర్ ఎ పేరుతో మరికొంత ఆదాయం సమకూరుస్తున్న అవి కూడా జేబులో వేసుకుంటూ స్థానికంగా మాత్రం ఉపాధ్యాయులు ఉండలేక పోవడం ఏమిటి, అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఆదివాసి గ్రామాలపై ఉపాధ్యాయుల సవతి ప్రేమ?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కొంతమంది ఉపాధ్యాయులు ఆదివాసి గ్రామాల్లో తమ తమ విధులు నిర్వర్తించడానికి సముఖంగా లేనట్లు కొన్ని ఆదివాసి గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉపాధ్యాయులు స్థానికంగా నివాసం ఉండవలసి ఉన్నా అక్కరకు రాని అనేక కారణాలు చూపుతూ ఎక్కడో దూరంగా నివసిస్తూ పాఠశాలలకు వారికి ఇష్టం వచ్చిన సమయానికి చేరుకుంటున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థుల్లో సైతం క్రమశిక్షణా రాహిత్యం ఏర్పడుతోంది.

### ఉపాధ్యాయులకు కొండంత అండగా ఉపాధ్యాయ సంఘాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉపాధ్యాయులను ఉన్నతాధికారులు వేరే చోటికి బదిలీలు చేసినా బదిలీ కాబడ్డ ఉద్యోగి మాత్రం తనకు నచ్చిన ప్రాంతాన్ని ఎన్నుకొని, తనకు అండగా ఉన్న తన ఉపాధ్యాయ సంఘం నాయకులతో జిల్లాస్థాయిలో పైరవీలు చేయిస్తూ అక్కడే తన ఉద్యోగ జీవితాన్ని కాపాడుకుంటూ బదిలీ కాబడ్డ ప్రాంతాన్ని చిన్నచూపుతోచూస్తుంటే ఆ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకునేది ఎప్పుడు? ఇప్పటికి చర్ల మండలంలోని కొన్ని ఆదివాసి ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువమంది ఉన్నా ఉపాధ్యాయులు మాత్రం అరకొరగానే ఉండటం వెనుక రహస్యం ఏమిటి? మైదాన ప్రాంతంలోని పాఠశాలల్లో విద్యార్థులు తక్కువ ఉన్నా ఉపాధ్యాయులు మాత్రం ఎక్కువమందితో ఉండి కొనసాగుతున్న విద్యాబోధన ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులతోఎందుకు కొనసాగడం లేదో అర్థం కావడం లేదు.

### అరకొర విద్యా బోధనతో అటకెక్కుతున్న విద్య

ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న విద్యా వ్యవస్థలో తమ పిల్లలను చదివించకుండా వారి పిల్లలకు మాత్రం ఉన్నత విద్య ఉత్తమంగా అందాలనే ఆశయంతో ప్రైవేట్ పాఠశాలలను ఎందుకు ఎంచుకుంటున్నారు. అంటే ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పనితీరుని వారికి వారే అంచనా వేసుకుంటూ లక్షలు ఖర్చు పెట్టి ప్రైవేట్ పాఠశాల వైపు పరుగులు పెడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలు బాగుపడాలన్నా, ఉపాధ్యాయుల పని తీరు మెరుగుపడాలన్నా, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే సమాజవృద్ధి జరుగుతుందని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(మొదటి పేజీ తరువాయి...)

జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని,



బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవి బాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓరమేష్, బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు .

# ఘన్ శ్యామ్ లాహోటి మృతికి సంతాపం

**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :**



పట్టణంలో ప్రముఖ వ్యాపార వేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఘన్ శ్యామ్ లాహోటి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకమని టిపిసిసి మహి ళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణలు పేర్కొన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ ఘన్ శ్యామ్ లాహోటి ప్రతి ఒక్కరిని చిరు నవ్వుతో పలకరించే మృదు స్వభావి అని, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘన్ శ్యామ్ లాహోటి జలగం వెంగళరావుతో అవినాభావా సంబం ధం ఉండేదని తెలిపారు. అంతేకాకుండా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో చాలా సన్నిహితంగా ఉండడం జరిగిందన్నారు. ఘన్ శ్యామ్ లాహో టి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వీధి వ్యాపారులకు గొడుగుల వితరణ





**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :**

ఇల్లందు పట్టణం లోని మార్కెట్ లో ఎండలో కూర్చుని కూగాయలు, పండ్లు, ఇతర వ్యాపారాలు చేసుకునే వారికి శనివారం జిల్లా సంక్షేమ అధికారి లేనిన స్వర్ణలత గొడుగులను వితరణగా అందజేశారు. వీధి వ్యాపారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలో వ్యాపారం చేస్తుండడంతో రానున్న వేసవిలో ఇబ్బందులు పడకుండా వీధి వ్యాపారుల సంక్షేమానికి గొడుగులను వితరణగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం కోటి లింగాల క్రాస్ రోడ్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆలయ చైర్మన్ భూక్యా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయంకృషితో ఎదగాలని సద్భావం అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన వారు సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. మహారాజ్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యల్. సునేష్, కృష్ణ, రవి నాయక్, తులసి రామ్, నరహరి, చాందావత్ రమేష్ బాబు, విజయ్, బావు సింగ్, కమల బాయ్, తారబాయ్, సరోజ, సుజాత, తులసి రామ్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో ఘనంగా రేడియో కిసాన్ దివాస్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :**




ఆకాశవాణి ద్వారా రైతులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో లాభదాయకమని, రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి. లక్ష్మీనారాయణమ్మ, వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.రవికుమార్ అన్నారు. శనివారం ఆకాశవాణి కిసాన్ దివస్ సందర్భంగా కొత్తగూ డెం ఆకాశవాణి కేంద్రంలో ఘనంగా కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణి కి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రేడియో ద్వారా ప్రసారమవుతున్న కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు, సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళలో మార్పు వచ్చిందని, అధిక పంటలు దిగుబడులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ప్రబలుతున్న నేపథ్యంలో కోళ్ల పెంపకం దారులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఈ వ్యాధికి టీకా లేదని తెలిపారు. ముందస్తు చర్యలు, ఫామ్ లను శుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధిని దూరంగా ఉంచవచ్చునని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కోళ్ల పెంపకం దారులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను ఆకాశవాణి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు, మొక్కల పెంపకం దారుడు నూర్వి రాజశేఖర్, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య, కొత్తగూడెం పశువైద్యాధికారి డాక్టర్ జి. ఆనందరావు, కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కొలిపాక శంకరరావు, ప్రోగ్రామ్స్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# టియుసిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి

**ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**




ఈనెల 16న కొత్తగూడెం ఉర్దూ ఘర్ హాల్ లో జరిగే టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లులు కోరారు. శనివారం ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ వాటర్ సప్లై, సీఎస్పీ శ్రీదేవి గ్యారేజ్, వద్ద జరిగిన ప్రచారాలలో వారు మాట్లాడుతూ వేరువేరు చోట పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో ఇల్లందు, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం, టేకులపల్లి, గుండాల ఏరియాలలో మహాసభలను నిర్వహించుకొని జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల వేతనాలు పెరుగుతున్న నిత్యవసర వస్తువులకు అనుగుణంగా లేవన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం కోరారు. కనీస వేతనం రూ. 26 వేల ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ మహాసభలో చర్చించి పోరాటాలను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కార్మిక వర్గం ఈ మహాసభలో పాల్గొని తమ హక్కుల కోసం జరిగే, పోరాట కర్తవ్యాలను పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, ఫయాజ్, రాజేష్, మహేష్, సదా, సంజీవ్, బాలాజీ, వెంకటేష్, నందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అజ్మీరభావ్ సింగ్ నాయక్

**ఇల్లెందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :**

ఫిబ్రవరి 17న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్కను నాటాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్ నాయక్ ఒడ్డుగూడెం గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రానికి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అంటూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మొక్కలు నాటడం హర్షినీయమన్నారు. తెలంగాణకు హరితహారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒక అటవీకరణ ఉద్యమ కార్యక్రమని తెలిపారు. తెలంగాణ మొత్తంలో మొక్కలను నాటి పచ్చదనం కనిపించాలని లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంతరించిపోతున్న అడవులకు పునరుద్ధీవాన్ని ఇవ్వటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన నాయకులు భుక్య సురేష్ నాయక్, నాయకులు బానోతు రామదాసు నాయక్, బానోతు రాజు కుమార్, విమల్, ముకుంద, రవీందర్, సంతోష్, రాహుల్, వంశీ, చరణ్, గురు, మాలోత్ రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తునికాకు ప్రూనింగ్ పనులు మొదలు పెట్టాలి : బందెల చంటి



**చర్ల , ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :**

తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి తునికాకు ప్రూనింగ్ పనులు మొదలుపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం , గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తునికాకు కొమ్మ కొట్టే పనులు వెంటనే ప్రారంభించాలని చర్ల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో రెండో పంటగా ఉన్న తునికాకు సేకరణ ద్వారా గిరిజన, గిరిజనేతర ప్రజలు ఉపాధి పొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు టెండర్లు నిర్వహించడంలో, కొమ్మ కొట్టు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు . సకాలంలో కొమ్మ కొట్టు పనులు ప్రారంభించాలని లేనియెడల తునికాకు దిగుబడి తగ్గుతుందని ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు పంటకు ఆధారపడినటువంటి కూలి బతుకులు బతుకుతూ ఎంతోమంది ఉన్నారని 2019 నుండి2023 వరకు తునికాకు పెండింగ్ బోనస్ బిల్లులు అవకతవకలు జరిగి అర్హులైనటువంటి వాళ్లకు అందలేదని దీనివలన చాలామంది అర్హులైన వాళ్లకు నష్టం జరిగిందని భవిష్యత్తులో అటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని పెరుగుతున్న టువంటి ధరలకు అనుగుణంగా తునికాకు కట్ట రేటు పెంచాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మచ్చ రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఊడుగుల షారోను, మండల నాయకులు దొడ్డి హరి నాగ వర్మ, గిరిజన సంఘం నాయకురాలు వరదల వరలక్ష్మి ,ఐద్వా మండలకార్యదర్శి పొడుపు గంటి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# సహజ యోగ ధ్యానంతో ప్రశాంతత సాధ్యం

– సహజయోగ తెలంగాణ ట్రస్టు రాష్ట్ర కో–ఆర్డినేటర్ గౌరీకృష్ణ




*బూర్గంపహాడ్,ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :*

సహజ యోగ ధ్యానంతో ప్రశాంతత సాధ్యమవుతుందని సహజ యోగ తెలంగాణ ట్రస్టు రాష్ట్ర కో–ఆర్డినేటర్ గౌరీకృష్ణ అన్నారు. మండల కేంద్ర మైన బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో నిర్వహించిన శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహజ యోగ ధ్యానం ప్రతి మనిషిలో ఉన్న కుండలిని, మనల్ని సృష్టించిన దైవశక్తితో అనుసంధానం చేసే పరిపూర్ణ ధ్యాన ప్రక్రియ అని దీనిద్వారా ప్రతిఒక్కరూ ఆత్మసాక్షాత్కారం పొందుతారన్నారు. ఈ సహజ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండటం సాధ్యమవుతుందన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ఈ సహజ యోగ అలవాటు చేసుకోవచ్చన్నారు. అన్ని కాలాల్లో పిల్లల నుంచి ముసలివారి వరకు ఈ యోగా చేసుకుంటే ఎంతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అంతేకాకుండా రైతులు, కూలీలు, యువకులకు సైతం ఈ సహజ యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజూ ఈ సహజ యోగను ప్రాక్టీస్ చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 30 నుంచి 40 గ్రామాల్లో సహజ యోగపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో 500 గ్రామాల్లో చైతన్యరథంతో అవగాహన కల్పించామన్నారు. ఏ మతానికి, ఏ పార్టీకి తాము సంబంధంకాదని, సహజ యోగాను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే తమ ధ్యేయమన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని సారపాక, మోరంపల్లిబంజర్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపాడు తదితర గ్రామాల్లో సహజ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సహజ యోగ తెలంగాణ ట్రస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుప్రజ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ కో ఆర్డినేటర్ అశ్విన్, కమిటీ సభ్యులు అమర్ సింగ్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్ల పెద్ద తండాలో సేవాలాల్ మహరాజ్ జయంతి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :*

గిరిజన బంజార ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని పురస్కరించుకుని రేగళ్ల పెద్ద తండాలో శనివారం గ్రామ పెద్దల సమక్షంలో బోగ్ బండారి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహరాజ్ స్పూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. ఆయన జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. మహరాజ్ అడుగుజాడలలో నడిచి ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ గిరిజన బిడ్డ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ జడ్పీటీసీ బాదావత్ రామ్ కోటి, సునావత్ కృష్ణ, బిచ్చ, చుక్కసాదు, బాలాజీ,దుగులోత్ వెంకన్న, మోహన్, గణేష్, జాను, రూప్ల నాయక్, కిషన్ పాల్గొన్నారు.

# నేడే ఏజెన్సీ గౌడు కుల పరిరక్షణ కమిటీ సమావేశం

*ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :*



నేడు మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరుగు ఏజెన్సీ గౌడ కుల పరిరక్షణ కమిటి సంఘీభావ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడు కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గౌడ కులస్తులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రద్దు అయిన సొసైటీలు పునరుద్ధించాలన్నారు. ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి గాయపడిన, మరణించిన, ఉచితంగా వైద్య సదుపాయం కల్పించాలని, మరణిస్తే వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, 50 ఏళ్ళు దాటిన ప్రతి గీత వృత్తి దారుడికి ఆసరా పించన్ ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతి గౌడుకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పదకాలు, ఏజెన్సీ గౌడు లకు ఇవ్వాలని కోరారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



*భద్రాచలం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లు పట్టివేత

*బూర్గంపాడు, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :*



అక్రమ మట్టి రవాణాపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శుక్రవారం రాత్రి బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామ శివారులోని సీతారామ కాలువ నుండి టిప్పర్లతో మట్టిని తరలిస్తుండంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పట్టుబడిన 3 టిప్పర్లను సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

# శేషగిరిరావు వర్ధంతి వేడుకలు




*ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :*

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకుడు, సింగరేణి కార్మికోద్యమనేత దేవూరి శేషగిరిరావు 77 వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శేషగిరిరావు చిత్రపటానికి ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి గని కార్మికోద్యమ నేత దేవూరి శేషగిరిరావు కార్మికోద్యమ చరిత్రలో చిరస్మరణీయుడని కొనియాడారు. తెల్లదొరల దౌర్జన్యం ఒకవైపు నైజాం మూకల సైర్య విహారం కాంట్రాక్టర్ల దోపిడీ మరోవైపు వారి మధ్య నలిగిపోతున్న కార్మికులను ఒకటి చేసి కార్మిక వర్గం దోపిడీకి, పీడనకు గురిఅవుతూ చాలిచాలని వేతనాలతో రక్షణ అణువంతులేని భయంకరమైన ప్రదేశాలలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి అండగా మే 1 1942లో ఏఐటియుసికి అనుబంధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారన్నారు. భూగర్భగనుల్లో పనిచేసే మహిళా కార్మికులను ఉపరితలంలో విధులు కల్పించే వరకు వారికి అండగా పోరాటాలు సాగించి సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి కార్మిక వర్గానికి అండగా నిలబడినప్పుడే మనం వారికిచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారాం, వెంకటేశ్వర్లు, సంజీవ చారి, శ్రీనివాస్, భూషణం, దేవరకొండ శంకర్, బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, కొమరయ్య, ఇబ్రహీం, కొమరయ్య, రాజయ్య, పోచయ్య, సత్యనారాయణ, భాస్కర్, రాజారామ్, సుబ్బరాజు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ 286వ జయంతి వేడుకలు





*టేకులపల్లి, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి :*

మండలంలోని గోలియా తండ సేవాలాల్ మహరాజ్ గుడిలో లంబాడీల ఆరాధ్య దేవుడు శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఇస్లావత్ నామ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూనిట్ హెడ్ ఐటీసీ లిమిటెడ్ శైలేంద్ర సింగ్, జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ ఐటీసీ లిమిటెడ్ రామ్ కిరణ్ చేతుల మీదుగా సేవాలాల్ మహరాజ్ క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి బోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల జీవన విధానానికి, అస్తిత్వానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు ఆటంకాలు కల్పించిన ఆంగ్లేయుల పాలనపై వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు, భారతదేశ హిందూ ధర్మాన్ని పాశ్చాతా సంస్కృతి నుండి కాపాడడానికి పోరాటం చేసిన ధన్యజీవి సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల జాతి మొత్తాన్ని సన్మార్గంలో నడిపించుటకు తాను చేసిన కృషి జాతి పట్ల ఆయనకు ఉన్న ప్రేమ అమోఘమైనది. దేవుళ్ళు మరెక్కడో ఉండరు మనుషుల మనసులలో ఉంటారని వారు తెలిపారు. ప్రతి బంజారా బిడ్డలు సృష్టిలోని ప్రాణం ఉన్న ప్రతి జీవి పై ప్రేమ, జాలి చూపించి మెసులుకోవాలని ఆమె తెలిపింది. బంజారా జాతి మొత్తాన్ని ఒక తాటిపై తీసుకొచ్చి నడిపించిన వ్యక్తి.బంజారా తెగ సంక్షేమానికై తన జీవితాన్నే త్యాగం చేసినా మహామనిషి కావున ఈ జాతి బిడ్డలు తనను తమ జాతిపిత అని పిలుచుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, సరిత, భూక్య సైదులు, భూక్య నాగేశ్వరరావు, కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, భూక్య కసన నాయక్, బి.బాలాజీ రావు, ఇస్లావత్ రమేష్, గుడి చైర్మన్ ఇస్లావత్ సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :**

మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామాల గిరిజనులకు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులకు ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాల్లోని గ్రామాల గిరిజన కుటుంబాల మౌలిక వసతుల కల్పనకు అధ్యయనం చేయడానికి వచ్చిన భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులతో తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి సమావేశం నిర్వహించారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు, గిరిజన పిల్లల కోసం విద్య, వైద్యం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎస్ఆర్ ద్వారా నిధులు మంజూరు చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, భద్రాచలం పట్టణంలో ఏరియా ఆసుపత్రి, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించినట్లు బృందం సభ్యులు పీవోకు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీతో జనరల్ డేవిడ్రాజ్, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, బృందం సభ్యులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష ఆశ్రమంలో ఘనంగా సుదర్శన హోమం

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :**



భద్రాద్రి దివ్యక్షేత్రంలో తొమ్మిది లక్షల గోమయ పిడకల తో జరుగుతున్న శ్రీ కల్పవృక్ష లక్ష్మీనారసింహ యజ్ఞరాజం లో భాగంగా శనివారం రెండవరోజు కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో డాక్టర్ శ్రీమాన్ కృ ష్ణ చైతన్య ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన హోమం, పూర్ణా హుతి నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎక్కడా జరగని అరుదైన యాగం గో సమిదలతో అత్యంత వైభవం జరిగిన ఈ హో మంలో పాల్గొన్న వారికి సకల కార్య సిద్ధి, రోగపీడ పరిహారం, కోర్టు వ్యవహారాల జయం కొరకై మహా సుదర్శన నారసింహ హోమం నిర్వహించామని, గో గోవింద కల్ప వృక్ష నరసింహ స్వామి సాలగ్రామ దర్శనం తోటి భక్తులకి సర్వైశ్వర్యాలు లభిస్తాయని సర్వ సుఖాలు పొందుతారని అన్నారు. ఈ ఆశ్రమంలో ముడుపులు కట్టిన ప్రతి ఒక్కరికి జయం జరిగిందని, ముఖ్యంగా సంతానలేమితో బాధపడే దంపతులు వచ్చి ముడుపు కట్టుకున్న వారికి అదృష్టం వరించిందని అన్నారు. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారిని దర్శించి, హోమం అనంతరం భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**పాల్వంచ, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :**

బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను శనివారం పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం బంజారా భవన్ లో బంజారా సంఘ నాయకులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆరాధ్య దైవానికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు పాల్గొన్నారు.



## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమిద్దాం

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత ఆవునూరి మధు పిలుపు

**టేకులపల్లి,ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి :**




హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమానికి కార్మికులు, ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత ఆవునూరి మధు అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను టేకులపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు..ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ అనేక హామీలను ప్రజలకు ఇచ్చి అందులో 6 గ్యారెంటీల ను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన తర్వాత ఆరు హామీలను అటకెక్కించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకై ఈనెల 20వ తేదీన హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీని ఏటిలో కలిపారని ఏ ఒక్క హామీపై స్పష్టత లేదని అధికారమే పరమావధిగా హామీలను గుప్పించి నేడు కాలయాపన చేస్తూ గడువులు పెడుతూ ప్రభుత్వం అసమర్థతను చాటుకుంటుందని అన్నారు. హామీల అమలకై ప్రజలు . కార్మిక వర్గం హైదరాబాదులో కదం తొక్కాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జా, భూక్య నర్సింగ్, గుగులోత్ రామచందర్, ఎట్టి నరసింహారావు కోడెం రవి, బోడ మంచా, మంగీలాల్ , బాలు, పివై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## వలస ఆదివాసీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి - ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ప్రభాత్ నగర్ ఎస్టి కాలనీలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ ఎం అడమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా ముత్యాల విశ్వనాథం సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు ఉన్నప్పటికీ పక్క రాష్ట్రం నుండి గత 30 సంవత్సరాల క్రితం ఇక్కడకు వచ్చిన వలస ఆదివాసీల గ్రామాలకు ఇప్పటి వరకు రోడ్లు, కరెంటు, మంచినీరు తదితర కనీస సౌకర్యాలు కల్పించలేదని. ఆదివాసీలపై ఫారెస్ట్, పోలీస్ అధికారుల దాడులు ,దౌర్జన్యాలు ఆపాలని. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని, ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పారా మిలటరీ పోలీసులను దింపి ఆదివాసి గ్రామాలపై దాడులు చేసి, ఆదివాసీల ఇండ్లను ధ్వంసం చేసి, ఆస్తులను లూటీ చేస్తూ, ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్ల పేర్లతో చంపి వేస్తూ నరమేధం సృష్టిస్తున్నారని, ఈ దుర్మార్గపు వైఖరి విడనాడాలని అన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి. కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. సభలో సిపిఐ పార్టీ గ్రామ నూతన కమిటీని ఎన్నుకొన్నారు.కమిటీ కార్యదర్శిగా యం.అడమయ్య, సహాయ కార్యదర్శిగా పోడియం అంజయ్య, రైతు సంఘం కార్యదర్శిగా సోడె రామచందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, సిపిఐ నాయకులు నిమ్మల రాంబాబు ఆవుల సతీష్, బోళ్ల ఉపేందర్ రెడ్డి, రేగు కృష్ణమూర్తి, తొట్ల బాల నర్సయ్య, నారి రాములు, లింగయ్య పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్

### సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆర్ డి ఓ దామోదర్ రావు

**భద్రాచలం ,ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :**





బంజారా జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ రావు అన్నారు.స్థానిక అభ్యుదయ భవన్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం స్థానిక సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా బంజారా ఉద్యోగుల లతో పాటు బంజారా పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యుదయ భవన్ లో బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆర్ డి ఓ దామోదర్ రావు , ఏవో గన్యా నాయక్ లు మాట్లాడుతూ హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు కూడా సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడయ్యాడని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారన్నారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేంందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారనీ, సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు.అనంతరం బంజారా పెద్దలు భూక్యా బాల్య నాయక్ ,బాణావత్ హరిచంద్ర నాయక్ ,మాజీ సర్పంచ్ భూక్యా శ్వేతలు మాట్లాడుతూ కులమత వర్గ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాల అడుగుజాడలలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బంజారా నృత్యాలతో విద్యార్థులు అలరించారు . ఈ వేడుకల్లో బి ఈ డి కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్ ,బంజారా నాయకులు భూక్యా బాల్యా నాయక్ ,హరిచంద్ర నాయక్ ,వాంకుడోత్ కృష్ణ లు సైతం నృత్యం చేయడంతో ఒక్కసారిగా చప్పట్లతో సభా ప్రాంగణం మొత్తం మారుమోగింది . అనంతరం ఆర్ డి ఓ దామోదర్ రావు ,ఏవో గన్యా నాయక్ లు స్వయంగా వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత ,బోడ వీరన్న ,వాంకుడోత్ కృష్ణ, బాదావత్ గోవింద్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ బానోత్ రాముడు, మదర్ నాయక్ ,భూక్యా రంగ ,భూక్యా కౌశిక్ ,లకావత్ వెంకటేశ్వర్లు ,బన్సీలాల్ ,యాల్ ఐ భూక్యా రామకృష్ణ ,ఫారెస్ట్ అధికారులు భూక్యా భాగ్య నాయక్,గుగులోత్ శోభన్ ,ఆర్ డి ఓ సిసి రామ్ నాయక్ ,దారావత్ రాందాస్ నాయక్,దారావత్ భాస్కర్ ,జరుపుల జ్యోతి , పిచుకలపాడు సర్పంచ్ బాదావత్ రాంబాబు,మాజీ సర్పంచ్ హర్జి నాయక్ ,మాలోత్ సరియ నాయక్ , మాలోత్ ఖీమా నాయక్,భూక్య బిచ్చ , తారాచంద్ ,మోహన్ , గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించారు... సాయం అందించారు

## మున్నూరు కాపు సంఘం ఔదార్యం

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రూ.50 వేల ఆర్థిక సహాయం



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** తీవ్రంగా గాయపడిన తమ సంఘంలోని వ్యక్తికి మున్నూరుకాపు సంఘం సభ్యులు ఆర్థిక సహాయం అందించే ఔదార్యం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని చిన్నంశెట్టి బజారుకు చెందిన మన్యం శివ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డి ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబం కావడంతో వారిని ఆదుకోవాలని సంకల్పించిన మునురుకాపు సంఘం అధ్యక్షులు కురిసెట్టి నాగబాబు నాయుడు సంఘంలోని సభ్యులకు వారి వివరాలను తెలుపుతూ సమాచారం అందించారు. స్పందించిన సభ్యులు తమ కుటుంబ సభ్యుడు కష్టంలో ఉన్నట్లు భావించి రూ.50 వేల రూపాయలను సేకరించి శివ కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, మట్లకుంట కామేశ్వరరావు, తిరుమలశెట్టి అప్పారావు, శెట్టిపల్లి రఘురామ్, గుండెపు నేని ఉపేంద్ర, తిరునాటి సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుక





**పాల్వంచ, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండల పరిధి పాండురంగాపురంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక జరిగింది, ఈ కార్యక్రమం సేవాలాల్ సేన నాయకులు అంగోత్ నగేష్,ఇస్లావత్ బాలు,గుగులోత్ భద్రు, బానోత్ భరత్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంకు అతిధిగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,( ట్రైబల్ వెల్ఫేర్ ) టీఎస్ టి డబ్ల్యూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి రాములు నాయక్, హిరణ్ గాంధీ ఏటీవో హాజరైనారు, ఈ సందర్భంలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం మహా బోగ్ కార్యక్రమం నిర్వహించారు,ఈ పూజ కార్యక్రమం గోర్ శిక్వాడి రాష్ట్ర నాయకులు బానోత్ భోజ్య నాయక్ నిర్వహించారు,మహాత్మా గాంధీ గారి కంటే ముందే అహింస,సత్యం పలకటం,గో సంరక్షణ, మత మార్పిడి చేయకుడదని,మందు. మాంసానికి దూరంగా ఉండాలని చెప్పిన మహా నీయుడు సేవాలాల్ మహారాజ్ అనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు,ఈ సందర్బంగా అంగోత్ నగేష్ అమ్మ మంగమ్మ జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీ నిర్వహించారు,ఈ కార్యక్రమం లో ఉపేందర్ ధర్మాసోత్, వెంకట్ బానోత్, మంగీలాల్ డిఈ కేటీపియస్, లక్ష్మోజీ, ఇస్లావత్ దేవి మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్, జబరులాల్, పంతులు, మాలోత్ హరిలాల్ వీరేందర్ శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.